బాధితుడికి మాజీ మంత్రి పరామర్శ

చన్‌బసప్ప ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

నారాయణఖేడ్, ఏప్రిల్ 15: కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న నారాయణఖేడ్ మండలం బాణాపూర్ మాజీ సర్పంచ్ కవిత భర్త చన్‌బసప్పను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పరామర్శించారు. ఆదివారం సాయంత్రం నారాయణఖేడ్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశంలో పాల్గొన్న అనంతరం మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌లతో కలిసి బాణాపూర్‌లోని చన్‌బసప్ప నివాసానికి వెళ్లి అతడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చన్‌బసప్పపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండించిన హరీశ్‌రావు కార్యకర్తలెవరూ అధైర్యపడొద్దని, ఎటువంటి పరిస్థితులు ఎదురైనా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

‘ఓపెన్’ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 15: జిల్లాలో ఓపెన్ స్కూల్ విధానంలో జరిగే వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి మే 2 వరకు థియరీ పరీక్షలు, 3వ తేదీ నుంచి ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఓపెన్ స్కూల్ విధానంలో జరగనున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షలకు 2,388 మంది విద్యార్థులు హాజరు కానుండగా, ఇంటర్మీడియట్ పరీక్షలకు 4,297 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఆయా మండలాల్లోని తహసీల్దార్లు పరీక్షా కేంద్రాలను విధిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు అదనపు విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఓపెన్ స్కూల్ పరీక్షలకు హాజరయ్యే పెద్దలు, గర్భిణీలు, చిన్నపిల్లల తల్లులు, దివ్యాంగులకు కింది ఫ్లోర్‌లోనే పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో డీఆర్వో పద్మజారాణి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఎస్.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికత యాత్రకు పాలిటెక్నిక్ విద్యార్థులు

సాంకేతికత యాత్రకు బయలుదేరిన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 15: సాంకేతికత యాత్రకు స్థానిక పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు బయలుదేరి వెళ్లారు. బ్యూరో ఆఫ్ ఇండియా స్టాండర్డ్స్ సహకారంతో గవర్నమెంట్ పాలిటెక్నిక్ విద్యార్థులు ఆధునిక సాంకేతికతపై అవగాహన కోసం సోమవారం రుద్రారంలోని తోషిబా పవర్ ట్రాన్స్‌మిషన్ ఆండ్ డిస్ట్రిబ్యూషన్‌ను సందర్శించారు. కళాశాల అధ్యాపకులు, ఈఈఈ విద్యార్థులకు ఆధునిక సాంకేతికతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ ఇలాంటి యాత్రలు విద్యార్థుల సార్వజనిక వికాసానికి ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. విజ్ఞాన యాత్రలో బీఐఎస్ స్టాండర్డ్స్ ప్రమోషన్ ఆఫీసర్ అభిసాయి ఇట్ట, ఈఈఈ ఇన్‌చార్జి హెచ్ఓడీజే ఆనంద్‌కుమార్, అధ్యాపకులు డాక్టర్ జె.దీప్తి, పి.అరుణ్, వర్క్‌షాప్ సిబ్బంది శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

విజయ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

జోగిపేటలో శోభాయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

అందోల్, ఏప్రిల్ 15: శ్రీరామ నవమిని పురస్కరించుకొని పట్టణంలోని హనుమాన్ ఆలయం నుంచి గౌని, పోచమ్మ ఆలయం మీదుగా బసవేశ్వర చౌక్ వరకు నిర్వహించే వీరహనుమాన్ విజయ శోభాయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ధర్మప్రచార్ కోకన్వీనర్ సుభాశ్‌చందర్ తెలిపారు. సోమవారం జోగిపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక బజరంగ్‌దళ్ నాయకులతో కలిసి శోభాయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సమాజాన్ని మరింత చైతన్యం చేయడమే లక్ష్యంగా శోభాయాత్ర చేపడుతున్నామని తెలిపారు. యాత్రలో యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చిరంజీవి, శ్రీనివాస్, ప్రశాంత్, రోహిత్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

కంది, ఏప్రిల్ 15: ఉపాధి హామీ పనుల్లో అనేక మార్పులు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సింలు పిలుపునిచ్చారు. సోమవారం కంది గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాల్లో పర్యటించి కూలీల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీకి సంబంధించిన రాష్ట్ర సాఫ్ట్‌వేర్‌ను కేంద్రం చేతిలోకి తీసుకొని అనేక మార్పులు చేస్తున్నదని, జియో ట్యాగింగ్ పేరుతో కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి కూలీలకు పనిముట్లు, తాగునీరు, టెంట్లు, మెడికల్ కిట్ల సౌకర్యం కట్ చేసిందన్నారు. కూలీలకు 9 వారాల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. 200 రోజుల పని దినాలు కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్ రూ.800లకు పెంచాలని డిమాండ్ చేశారు. వడదెబ్బ నుంచి కూలీలను రక్షించాలని, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నర్సింలు, సుజాత, నసీమ, లక్ష్మి, అంజయ్య పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో లక్ష పట్టివేత

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 15 : లోక సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసుల ముమ్మరంగా వాహన తనిఖీలను నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి సిద్దిపేట వన్‌టౌన్ సీఐ లక్ష్మీబాబు ఆధ్వర్యంలో పట్టణంలో కాంచిట్ చౌరస్తాలో సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేశారు. పట్టణానికి చెందిన ప్రభాకర్‌రెడ్డి తన కారులో ఎలాంటి అనుమతులు లేకుండా తీసుకెళ్తున్న లక్ష రూపాయలను సీజ్ చేశారు.

బీజేపీ నేతల ఇంటింటి ప్రచారం

బొల్లారం, ఏప్రిల్ 15: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ నేతలు మున్సిపాలిటీ పరిధిలో సోమవారం ఇంటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బీజేపీకి ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావును గెలిపించాలని కోరారు. అనంతరం కాషాయ జెండాలతో వాడవాడలా ర్యాలీ నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకుడు రవీందర్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మేఘనారెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా చేపట్టాలి

- రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు
- జిల్లాలో 211 కొనుగోలు కేంద్రాలు
- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతి

హత్నూరలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తేమ శాతం పరిశీలిస్తున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి

హత్నూర, ఏప్రిల్ 15: జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశించారు. సోమవారం మండల కేంద్రమైన హత్నూర, చీక్‌మద్దూర్ గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదన్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని తేమ, తాలు లేకుండా చూసి కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, విద్యుత్ దీపాలు తదితర వసతులు కల్పించాలన్నారు. జిల్లాలో 211 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని లక్షా 96 వేల 519 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వారంలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలుంటే 08455276155కి కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో కాసేపు మాట్లాడారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాధురి, డీఆర్‌డీవో జ్యోతి, డీసీవో ప్రసాద్, డీపీఎం కొండల్‌రావు, డీఎస్‌వో వనజాక్షి, ఐకేపీ డీపీఎం చాయాదేవి, ఏడీఏ అరుణ, తహసీల్దార్ ఫర్హీన్‌షేక్, ఏపీఎం దేవేందర్, ఏపీవో ప్రవీన్‌రావు, ఆర్ఐ శ్రీనివాస్, సీఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 15: జిల్లాలో అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అగ్నిమాపక వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ వరకు వారం రోజులపాటు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాములు, షాపింగ్ మాల్స్, పాఠశాలలు, సినిమా థియేటర్లు, దవాఖానలు తదితర ప్రదేశాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా యజమానులను అప్రమత్తం చేయాలన్నారు. అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ మనోజ్, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఏడీఎఫ్‌వో సుధాకర్, సీఐ శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మళ్లీ బీఆర్ఎస్‌లోకి చేరిన నాయకుడు

దిగంబర్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, దేవీప్రసాద్

కోహీర్, ఏప్రిల్ 15: ఝరాసంగం మండల బీఆర్ఎస్ నాయకుడు, సోషల్ మీడియా వారియర్ దిగంబర్ సోమవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్ సమక్షంలో సొంతగూటికి చేరాడు. ఈ సందర్భంగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పటిష్టానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం, మాజీ అధ్యక్షుడు నర్సింహగౌడ్, మాజీ సర్పంచ్ బస్వరాజ్, యాదుల్, ఉదయ్‌కుమార్, సామెల్‌రాజ్, రాజ్‌కుమార్, వసంత్‌కుమార్ పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపిద్దాం

నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్

న్యాల్‌కల్, ఏప్రిల్ 15: జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీగా గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎం.రవీందర్ అన్నారు. అందోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేపట్టే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మండలంలోని డప్పూర్, అత్మూర్, గంగ్వార్, మామిడ్గి, ముంగి, న్యాల్‌కల్ తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ హక్కుల కోసం పార్లమెంట్‌ల్లో కోట్లాడింది బీఆర్ఎస్ ఎంపీలు మాత్రమే అన్నారు. జహీరాబాద్ లోక్‌సభ పరిధిలో సమస్యలు పరిష్కారం కావాలంటే గాలి అనీల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఆరు గ్యారెంటీలు అని మోసం చేసిన కాంగ్రెస్ వైఫల్యాలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించినట్లే గాలి అనీల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు నేతృత్వంలో పనిచేసి గాలి అనీల్‌కుమార్‌ను గెలిపించుకొని మాజీ సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇద్దామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, సంగ్రాంపాటిల్, ప్రవీణ్‌కుమార్, సంగమేశ్వర్, మాజీ సర్పంచ్‌లు మల్లారెడ్డి, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపునకు సహకరించాలి

ప్రాటెం మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డితో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, ఏప్రిల్ 15: బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి పార్టీకి సంబంధించిన సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులను కలిసి మద్దతు కోరుతున్నారు. ఇందులో భాగంగా సోమవారం ప్రాటెం మాజీ చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆదర్శ్‌రెడ్డితో కలిసి ఆయన జూబ్లీహిల్స్‌లోని భూపాల్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను కలిసి మెదక్ లోక్‌సభ ఎన్నికలపై చర్చించారు. మెదక్ జిల్లాలో సీనియర్ నాయకుడిగా ఉన్న భూపాల్‌రెడ్డి అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి పలు సూచనలు చేశారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రాటెం చైర్మన్, ఎమ్మెల్యే, అభ్యర్థి చర్చించారు. మెదక్ గడ్డపై గులాబీ జెండాను ఎగురవేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకువెళ్లాలన్నారు. ఆర్సీపురం డివిజన్‌లో మాజీ సర్పంచ్ వెన్నవరం రాజేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డిని కలిసి మద్దతు తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రచారపర్వంలో సహకరించాలని కోరారు. అంతకుముందు ప్రాటెం మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో కుమార్‌గౌడ్, పరమేశ్, అంజయ్య, అవినాశ్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, దిలీప్‌సింగ్, బూన్, విష్ణువర్ధన్‌రెడ్డి, జానీ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ సభను విజయవంతం చేద్దాం

కవేలిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు

కోహీర్, ఏప్రిల్15: జహీరాబాద్, మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం సుల్తాన్‌పూర్‌లో నిర్వహించే ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులు అన్నారు. సోమవారం కోహీర్, కవేలి, వెంకటాపూర్, కొత్తూర్, చింతల్‌ఘాట్ గ్రామాల్లో సందర్శించి బీఆర్ఎస్ కార్యకర్తలతో జన సమీకరణపై చర్చించారు. మంగళవారం సాయంత్రం 5.30 గంటల వరకు సభా స్థలికి చేరుకోవాలని సూచించారు. సభకు మాజీ సీఎం కేసీఆర్ హాజరుకానున్నారని చెప్పారు. యా దాద్రిలో లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని నిర్మించిన కేసీఆర్ ఎన్నడూ ఓట్ల కోసం మత రాజకీయాలు చేయలేదన్నారు. కానీ ఇతర పార్టీలు ప్రజలను విడగోడుతున్నాయని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్‌పై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. వ్యతిరేకత ప్రారంభమయ్యిందన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మ్యాథరి ఆనంద్, సయ్యద్ అక్తర్, గోపాల్‌గౌడ్, రఫీ ఉన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

అందోల్, ఏప్రిల్ 15: బీజేపీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సమక్షంలో సోమవారం పలువురు నాయకులు బీజేపీలో చేరారు. జిల్లా టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు గంగా జోగినాథ్‌తోపాటు టీడీపీ అందోల్ మండల మాజీ అధ్యక్షుడు సంగారెడ్డి, పలువురు లింగాయత్ సమాజ్ నాయకులు బీజేపీలో చేరగా బీబీ పాటిల్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటువేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు సిద్ధేశ్వర్, నాయకులు జగదీశ్వర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

హత్నూర, ఏప్రిల్ 15: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్ అన్నారు. సోమవారం హత్నూరలో మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశాన్ని అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దారన్నారు. బీజేపీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతోమేలు చేస్తున్నాయన్నారు. బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలోని అన్నిగ్రామాల్లో మహిజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నాగప్రభుగౌడ్, నాయకులు అశోక్, రాజు, శ్రీశైలం, గిరిశ్, ప్రభాకర్, నవీన్, సుధాకర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల మరమ్మతులకు నిధులు మంజూరు

మునిపల్లి : మాట్లాడుతున్న ఎంఈవో ధశరథ్

రాయికోడ్, ఏప్రిల్ 15 : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల మరమ్మతులకు నిధులు మంజూరు చేసిందని ఎంపీడీవో ఎంఎం షరీఫ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లోని స్వయంసహాయక సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో పాఠశాలలకు అవసరమైన పనులు చేయించాలన్నారు. 38 గ్రామాల్లోని పాఠశాలల మరమ్మతులకు రూ.93 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఐకేపీ, పంచాయతీ కార్యాదర్శులు అందుబాటులో ఉంటూ ఈ పనులను పూర్తిచేయాలన్నారు.న సమావేశంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, ఐకేపీ మండల అధికారి నర్సింహులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యాదర్శులు ఉన్నారు.

మౌలిక వసతుల కల్పనకు నిధులు

జిన్నారం, ఏప్రిల్ 15: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరయ్యాయని ఎంపీపీ రవీందర్‌గౌడ్ సోమవారం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలోని 31 జడ్పీ హెచ్ఎస్, యూపీఎస్, పీఎస్ పాఠశాలల్లో తాగునీరు, కరెంటు, ప్లంబింగ్, టాయిలెట్ తదితర మైనర్ రిపేర్లు చేసేందుకు రూ.75 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. విద్యార్థుల సంఖ్య, సమస్యలను బట్టి పాఠశాలలకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఈ వేసవిలో పాఠశాలల్లో 'అమ్మ ఆదర్శ కమిటీ'ల ద్వారా పనులు జరుగుతాయని తెలిపారు. పాఠశాలకు ఆయా గ్రామాల వీఏవో చైర్మన్‌లుగా ఉంటారని, ఎస్ఎంసీ చైర్మన్‌లతో కలిసి పాఠశాలల్లో సమస్యలను మంజూరైన నిధులతో పరిష్కరిస్తారన్నారు. 'మన ఊరు-మన బడి'కి ఎంపికైన పాఠశాలలు మినహాయించి మిగతా పాఠశాలల్లో కనీస సౌకర్యాలను కల్పిస్తారని తెలిపారు.

పాఠశాలల అభివృద్ధికి నిధులు

మునిపల్లి, ఏప్రిల్ 15: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మునిపల్లి ఎంపీడీవో హరినందన్‌రావు తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లతో నిర్వహించిన సమావేశంలో మునిపల్లి మండలంలోని 32 పాఠశాలల్లో మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో దశరథ్, మండల పీఆర్ఎఈ మధుకర్, ఐకేపీ ఏపీఎం భాగయ్య ఉన్నారు.

ప్రజా ఆశీర్వాద సభను సక్సెస్ చేయాలి

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

చౌటకూర్, ఏప్రిల్ 15 : ఎంపీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామ శివారులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద (కేసీఆర్) సభను సక్సెస్ చేయాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. అందోల్ నియోజకవర్గంలోని ప్రతి పల్లె నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

వ్యక్తి అదృశ్యం

నేదనూరి సత్తిబాబు

అమీన్‌పూర్, ఏప్రిల్ 15 : ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన అమీన్‌పూర్ మండలం కృష్ణారెడ్డి గ్రామంలోని రెయిన్‌బో మెడోస్ కాలనీలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీకి చెందిన నేదనూరి సత్తిబాబు (48) ఈనెల 13న బయటకు వెళ్లి తిరిగిరాలేదు. బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. సత్తిబాబు కుమారుడు సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రైనీ కలెక్టర్‌గా మనోజ్

కలెక్టర్ వల్లూరు క్రాంతికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ట్రైనీ కలెక్టర్ మనోజ్

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 15: జిల్లాకు ట్రైనీ కలెక్టర్‌గా మనోజ్ వచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన కలెక్టర్ వల్లూరు క్రాంతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ట్రైనీ కలెక్టర్‌గా మనోజ్‌ను కేటాయించింది. 2023 బ్యాచ్ ఐఏఎస్‌కు చెందిన అధికారి.

జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

మనూరు, ఏప్రిల్ 15: గ్రామాల్లోని రైతులు జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ సిబ్బంది స్వప్న సూచించారు. సోమవారం మనూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోదాంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జొన్న పంటకు ప్రభుత్వం రూ.3,180 మద్దతు ధర ఇస్తున్నదని తెలిపారు. రైతులు జొన్నలను మార్కెట్‌కు తీసుకువచ్చే ముందు శాంపిల్స్ తీసికొని వస్తే టోకెన్ అందజేస్తారని పేర్కొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

రైల్వే స్టేషన్‌లో అవగాహన కల్పిస్తున్న అధికారులు

కోహీర్, ఏప్రిల్ 15 : జహీరాబాద్ పట్టణంలోని అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం అగ్నిమాపక వారోత